సంపుటి :02 సంచిక :140 పేజీలు :05 వెల ₹5

అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people

బుధవారం 23, జూలై 2025

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- దేశాయిపేట ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

02





# అధికారులు హాస్టళ్ల బాట

- విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల పరిశీలన
- జిల్లా కలెక్టర్ కు నివేదిక

02



# బొగత పరవళ్లు

వరుసగా కురుస్తున్న వర్షాలకు ములుగు జిల్లా ఏజెన్సీలోని కొండలు, కోనల్లో వాగులు పొంగుతున్నాయి. ఫలితంగా వెంకటాపురంలోని జలపాతం ఉవ్వెత్తున దుంకుతుంది. జలపాతం సవళ్లు సమీప గ్రామాల ప్రజలను ఆకర్షించాయి. ఫలితంగా మంగళవారం జలపాతం వద్ద సందడి నెలకొన్నది.



వర్షాల దృష్ట్యా ప్రజలు

# అలెర్ట్ గా ఉండాలి

05

- లోతట్టు ప్రాంతాలను, నది వరదను చూడడానికి వెళ్లొద్దు
- భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

- బెదిరింపుల అడ్డా.. మానుకోట జిల్లా
- స్టూడెంట్ లీడర్లు, దళారుల బేరాలకు వార్డెన్లు బెంబేలు
- విద్యార్థుల కాస్మొటిక్, ఆహార మెనూ, డెవలప్‌మెంట్ నిధుల్లో కోత
- చివరకు పిల్లలకు అందే వసతులు, పౌష్టికాహారం అరకొర
- వసతుల కల్పన లేక కొందరు విద్యార్థులు డ్రాపౌట్స్
- వార్డెన్లు, సిబ్బంది పోస్టింగ్స్‌లోనూ మాఫియా పైరవీలు
- అప్పటికే ఉన్నవారిని తొలగించేందుకు ఏసీబీ దాడులకు ప్లాన్
- ఈ మాఫియా ఆగడాలను సర్కార్ అరికట్టాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రుల డిమాండ్

## దోపిడీ మాఫియాదైనా

ఆశ్రమ పాఠశాలల్లో మాఫియా లీలలు

# ద్రోహం విద్యార్థులకే!






ఏటూరు నాగారం ఐటీడీఏ పరిధి మహబూబాబాద్ జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలపై ఆధారపడి జీవిస్తున్న స్టూడెంట్ యూనియన్ నాయకులు, దళారుల గురించి పాఠకులు తెలుసుకున్నారు. అసలు స్టూడెంట్ యూనియన్ నాయకులు ఎలా పుడతారు. ఎలా ప్రధాన స్రవంతిలోని విద్యార్థి సంఘాల్లో సభ్యులుగా చేరతారు. ఎలా దోచుకుంటారు. ఎలా సంఘాల నుంచి బయటకు వస్తారు. లేదా ఆయా సంఘాల నుంచి ఎలా గెంటివేసుకునేలా చేస్తారు. తిరిగి దళారుల చెంతకు ఎలా చేరతారు. ఆ దళారీ దందా ఎలా షురూ చేస్తాడు. అనేక స్టూడెంట్ యూనియన్లను ఎలా ఆశ్రమ పాఠశాలల్లోకి ఎగదోస్తాడు. వార్డెన్లు, యాజమాన్యాలతో ఎలా బేరం మాట్లాడతాడు. తీసుకున్న అసలు కొసరు స్టూడెంట్ యూనియన్లకు విదిల్చి పెద్ద మొత్తంలో దళారీ ఎలా దోచుకుంటాడనేది తెలుసుకున్నాం. ఇవాళ ఈ మాఫియా ఫియర్ వల్ల చివరకు విద్యార్థులు ఎలా నష్టపోతారనేది తెలుసుకుందాం!

- అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

02

మాఫియా ఫియర్ - 4

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర అటవీ, పర్యావరణ,దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- దేశాయిపేట ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన



అక్షరదర్బార్, వరంగల్: పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని 12వ డివిజన్ దేశాయిపేట ఎస్సీ కాలనీ ప్రాంతంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, స్థానిక కార్పొరేటర్ కావేటి కవితలతో కలిసి మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ ప్రతులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులతో కలిసి దేశాయిపేట ఎస్సీ కాలనీలో కలియ తిరుగుతూ అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించారు. కొండా సురేఖ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకోవాలని, నియోజకవర్గానికి 3500 ఇళ్లు మొదటి విడతలో మంజూరయ్యాయని, రెండో విడతలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిధులను ఏమాత్రం ఆలస్యం చేయడం లేదని మంత్రి తెలిపారు. బేస్మెంట్ పూర్తి అయిన తర్వాత రూ.లక్ష, గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత రూ.1.25 లక్షలు, స్లాబ్ పూర్తయిన తర్వాత రూ.1.75 లక్షలు, మిగిలిన పనులు పూర్తయిన తర్వాత రూ.లక్ష విడుదల చేస్తున్నామన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇసుక ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలను మాత్రమే మేస్త్రీలకు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరిలో మధ్య దళారుల ప్రమేయం లేకుండా చూడాలని, అలాంటివి దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శుభం, కార్పొరేటర్ బస్వరాజ్ కుమార్, బల్దియా ఉప కమిషనర్ ప్రసన్న రాణి, సీఎంహెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, తాసిల్దార్ ఇక్బాల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అక్షర దర్బార్ Voice of the people

మాఫియా ఫియర్ - 4

# దోపిడీ మాఫియాదైనా

# ద్రోహం విద్యార్థులకే !

## ఆశ్రమ పాఠశాలల్లో మాఫియా లీలలు

ఏటూరు నాగారం ఐటీడీఏ పరిధి మహబూబాబాద్ జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలపై ఆధారపడి జీవిస్తున్న స్టూడెంట్ యూనియన్ నాయకులు, దళారుల గురించి పాఠకులు తెలుసుకున్నారు. అసలు స్టూడెంట్ యూనియన్ నాయకులు ఎలా పుడతారు. ఎలా ప్రధాన స్రవంతిలోని విద్యార్థి సంఘాల్లో సభ్యులుగా చేరతారు. ఎలా దోచుకుంటారు. ఎలా సంఘాల నుంచి బయటకు వస్తారు. లేదా ఆయా సంఘాల నుంచి ఎలా గెంటివేసుకునేలా చేస్తారు. తిరిగి దళారుల చెంతకు ఎలా చేరతారు. ఆ దళారీ దందా ఎలా షురూ చేస్తాడు. అనేక స్టూడెంట్ యూనియన్లను ఎలా ఆశ్రమ పాఠశాలల్లోకి ఎగదోస్తాడు. వార్డెన్లు, యాజమాన్యాలతో ఎలా బేరం మాట్లాడతాడు. తీసుకున్న అసలు కొసరు స్టూడెంట్ యూనియన్లకు విదిల్చి పెద్ద మొత్తంలో దళారీ ఎలా దోచుకుంటాడనేది తెలుసుకున్నాం. ఇవాళ ఈ మాఫియా ఫియర్ వల్ల చివరకు విద్యార్థులు ఎలా నష్టపోతారనేది తెలుసుకుందాం !

– అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

- బెదిరింపుల అడ్డా.. మానుకోట జిల్లా
- స్టూడెంట్ లీడర్లు, దళారుల బేరాలకు వార్డెన్లు బెంబేలు
- విద్యార్థుల కాస్మోటిక్, ఆహార మెనూ, డెవలప్‌మెంట్ నిధుల్లో కోత
- చివరకు పిల్లలకు అందే వసతులు, పౌష్టికాహారం అరకొర
- వసతుల కల్పన లేక కొందరు విద్యార్థులు డ్రాపౌట్స్
- వార్డెన్లు, సిబ్బంది పోస్టింగ్స్‌లోనూ మాఫియా పైరవీలు
- అప్పటికే ఉన్నవారిని తొలగించేందుకు ఏసీబీ దాడులకు ప్లాన్
- ఈ మాఫియా ఆగడాలను సర్కార్ అరికట్టాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రుల డిమాండ్




మహబూబాబాద్ జిల్లా పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో అమలవుతున్న ఆహార మెనూ, నియమ నిబంధనలను దళారీ ఎప్పటికప్పుడు గమనిస్తాడు. ఆ దళారీ ఒక డాక్టర్ కావొచ్చు. ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు కావొచ్చు. ఆ దళారీ ఒక్కరు కావొచ్చు. లేదా పలువురు కావొచ్చు. కానీ, దళారీ లేదా మధ్యవర్తి చేసే పని మాత్రం ఇదే. ఆశ్రమ పాఠశాలల్లోని లోటుపాట్లను తెలుసుకుంటాడు. వంటవారు, అటెండర్ల.. వంటి వేగుల ద్వారా లోగొట్టు తెలుసుకుంటాడు. అలాగే హాస్టళ్లలో అమలవుతున్న ఆహార మెనూ గురించి క్షుణ్ణంగా తెలుసుకుంటాడు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఏ రోజు ఎలాంటి పౌష్టికాహారం అందించాలనేది తెలుసుకుంటాడు. ఒకవేళ మెనూ అమలు కాకపోతే, ఎందుకు అమలు కావడం లేదని, అమలైతే నాణ్యత ఎందుకు లేదని స్టూడెంట్ యూనియన్లను ఆందోళనకు పురమాయిస్తాడు.

### లెక్కలు తేలుస్తారు..

ఏ సీజన్‌లో ఏ కూరగాయలు, ఏ ఆకు కూరలకు ఎంత ఖరీదు ఉంటుందనేది దళారీకి కచ్చితమైన అవగాహన ఉంటుంది. వర్షాకాలంలో ఆకు కూరలకు ఎక్కువ ధరలు, ఇతర సీజన్లలో తక్కువ ధరలు ఉంటాయి. కొన్ని సీజన్లలో మనం వంటకాల్లో తరచూగా వినియోగించే టమాటాలు, ఉల్లిపాయలు తక్కువగా ను, కొన్నిసార్లు అమాంతం ధరలు పెరుగుతాయి. ఇలా.. అన్నింటిపై అవగాహన ఉన్న దళారీ ఆ ప్రాంతంలో వార్డెన్లు మెనూపై ఐటీడీఏ ట్రెజరీకి పెట్టుకున్న బిల్లలను పరిశీలిస్తాడు. అదేలా సాధ్యమంటే.. ఆ ఐటీడీఏ ట్రెజరీ విభాగంలోనూ దళారీకి అంత పలుకుబడి ఉంటుందని వేరే చెప్పనక్కర్లేదు. ఇక బిల్లుల్లో ఏ కూరగాయకు వార్డెన్ ఎంత ధర వేశాడు. ఏ ఆకుకూర ఎంత పరిమాణంలో తీసుకున్నాడు. ఎంత బిల్లు వేసుకున్నాడు. అని చూసి ఎక్కువ ధరలు వేసిన వాటిని గుర్తించి, వార్డెన్లపై బెదిరింపులు షురూ చేస్తాడు. బేరసారాలు మొదలుపెడతాడు.

### డిప్యూటేషన్ల మాయ.. ఏసీబీ దాడులు..

దళారులు చేసే మరో దందా డిప్యూటేషన్ల దందా. మానుకోట జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల్లో ఏ వార్డెన్‌కు ఎక్కడ పోస్టింగ్ ఇవ్వాలన్నా, ఏ అటెండర్‌కు ఎక్కడ పోస్టింగ్ రావాలన్న దళారుల పైరవీలే ఎక్కువగా నడుస్తాయనే ప్రచారం జిల్లాలో జోరుగా నడుస్తుంది. ఉదాహరణకు జిల్లాకేంద్రంలోని ఓ ఆశ్రమ పాఠశాల వార్డెన్ పోస్టుపై ఒక మహిళా ఉద్యోగి కన్ను పడింది. ఆ పోస్టును ఎలాగైనా దక్కించుకోవాలని ఉందని పోలీస్ అధికారి అయిన తన భర్తకు చెప్పింది. ఇక ఆ పోలీస్ అధికారి రంగంలోకి దిగాడు. దళారులను ఆశ్రయించాడు. ఆ దళారీ స్టూడెంట్ యూనియన్లను పురమాయించాడు. ఇక తర్వాత ఏముంది? అప్పటికే సదరు ఆశ్రమ పాఠశాల వార్డెన్‌పై అవినీతి ఆరోపణలు.. వగైరా వగైరా షురూ. కట్ చేస్తే ఓ రోజు ఆశ్రమ పాఠశాలలో అవినీతి నిరోధకశాఖ దాడులు. సదరు వార్డెన్‌పై అవినీతి మరకలు. వారం తిరిగే లోపు ఉద్యోగం ఊస్టింగ్. ఇక వార్డెన్ పోస్టులోకి సదరు పోలీస్ అధికారి సతీమణి ఆగమనం. వీలేతే పోస్టింగ్, లేదంటే డిప్యూటేషన్. మొత్తానికి దళారీ, స్టూడెంట్ యూనియన్ కలుగజేసుకుంటే నచ్చిన చోట పోస్టింగ్ పక్కా.. ఈ దళారులను ఎస్జీటీలు సైతం వినియోగించుకుంటున్నారు. తమకు అనువైన చోట వార్డెన్ పోస్ట్ కావాలని దళారులను ఆశ్రయించి, ఆ విధంగానే పోస్టింగ్ పొందుతున్నారు. అప్పటికే సదరు ఎస్జీటీ పాఠాలు చెప్పే బడిలో మాత్రం ఉపాధ్యాయులు కరువు.

### విద్యార్థుల వసతులపై ప్రభావం

స్టూడెంట్ యూనియన్లు, దళారుల దెబ్బకు వార్డెన్లు, ఇతర అధికారులు హడలిపోతున్నారు. వారి ధన దాహానికి సొంత జీతాలు, సొంత అలవెన్సులు వదులుకోలేక విద్యార్థుల కోసం సర్కార్ విడుదల చేసే కాస్మోటిక్ చార్జీలు, ఆహార మెనూకు వచ్చే నిధులు, ఆశ్రమ పాఠశాలల్లో మరమ్మతులు, డెవలప్‌మెంట్ పనులకు వచ్చే నిధుల్లో వార్డెన్లు కోత పెట్టాల్సిన పరిస్థితి నెలకొన్నది. అది అవినీతే అయినప్పటికీ, వారికి ఆ ఆగత్యం తప్పడం లేదు. వచ్చిన నిధులన్నీ ఇక యూనియన్లకు, దళారులకు పంచిపెట్టి, వార్డెన్లూ తిన్నాక ఇక విద్యార్థులకు ఏం మిగులుతుంది? సున్నా.. ఆశ్రమ పాఠశాలల ఖాతాలో ఏముంటుంది? సున్నా.. నిధులు లేవనే సాకుతో ఇక వార్డెన్లు హాస్టళ్లలో ఎలాంటి మరమ్మతులు చేయించరు. వానకాలమైనా పిల్లలకు దుప్పట్లు పంచరు. చలిగాలి వీస్తున్నా గదులకు కిటికీలు పెట్టించరు. ఫలితంగా పిల్లలు ఈ హాస్టల్ బాగాలేదని డ్రాపౌట్ అవుతారు. అలా పిల్లలు డ్రాపౌట్ అయిన తర్వాత కూడా వారి అడ్మిషన్లను వార్డెన్లు తొలగించరు. ఆ విద్యార్థులపై వచ్చే నిధులపైనా వార్డెన్లు కన్నేస్తారు. ఆ డబ్బూ దోచేస్తారు. తాను తిన్నది కాక.. విద్యార్థి లీడర్లు, దళారులకు పప్పు బెల్లాల్లా దోచిపెడతారు. మానుకోట జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలపై ఆధారపడి, దోచుకుంటున్న వార్డెన్లు, దళారులు, స్టూడెంట్ లీడర్ల పనిపట్టాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు. ఏటూరు నాగారం ఐటీడీఏ పరిధిలోని యంత్రాంగంలోని లోపాలను ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# అధికారులు హాస్టళ్ల బాట

### విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల పరిశీలన

### జిల్లా కలెక్టర్ కు నివేదిక

అక్షరదర్బార్, భూపాలపల్లి: జిల్లాలోని అన్ని వసతి గృహాల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు బుధవారం ప్రత్యేక అధికారులు హాస్టళ్లను సందర్శించారు. విద్యార్థులకు భోజనం, ఉండేందుకు వసతి, హాస్టల్ శుభ్రత, తాగునీరు, విద్యుత్ సరఫరా, ఆరోగ్య సంరక్షణ తదితర అంశాలపై అధికారులు పరిశీలన నిర్వహించారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు హాస్టల్ వంటగదులు, భోజన క్రమం, ఆరోగ్య నిబంధనలు, హాజరు పట్టికలు, మరుగుదొడ్లు, మంచినీటి పరిస్థితిని పరీక్షించారు. అవసరమైన మార్పులు, మెరుగుదలలపై వివరాలతో కూడిన నివేదికను కలెక్టర్ కు సమర్పించనున్నారు. ప్రతి వసతి గృహం విద్యార్థులకు సురక్షితంగా, ఆరోగ్యంగా, శుభ్రంగా విద్యాభ్యాసానికి అనువుగా ఆహ్లాదకరంగా ఉండేలా అన్ని చర్యలు తీసుకోవాలన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు అధికారులు మూకుమ్మడిగా హాస్టళ్ల బాట పట్టారు. విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం సహించొద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు.




# అప్రమత్తంగా ఉండాలి

### సీజనల్ వ్యాధులపై హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### హసన్ పర్తిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



అక్షరదర్బార్, హసన్ పర్తి: వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు వైద్య సేవలందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని ఉన్నతశ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ విభాగాన్ని పరిశీలించి అక్కడ ఉన్న పేషెంట్స్ తో కలెక్టర్ మాట్లాడి ఆరోగ్య కేంద్రం ద్వారా అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీని సందర్శించి మందుల నిల్వలను అడిగి తెలుసుకున్నారు. ఈ-ఔషధి పోర్టల్ లో ఫార్మసికి కావాల్సిన మందులను ఎలా ఇండెంట్ చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఉప కేంద్రాలకు మందులను ఏ విధంగా అందిస్తున్నారనే వివరాలను వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎన్సిడి కార్యక్రమంలో బీపీ, షుగర్ లాంటివి ఏ విధంగా స్క్రీనింగ్ చేస్తున్నారని, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు మందులను ఏ విధంగా అందుతున్నాయి అనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తొలగింపు ప్రతిపాదనలో ఉన్న ఆరోగ్య కేంద్రంలోని పేషంట్ వార్డ్, థియేటర్లను కలెక్టర్ పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ ను పరిశీలించి నమూనాలను ఏ విధంగా సేకరిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రమైన వాతావరణం ఉండాలని, నిరంతరం పరిశుభ్రతను పాటించాలన్నారు. అవసరమైన మందులు అన్ని ఫార్మసీలో అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, యుపిహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ భార్గవ్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సాంబయ్య కుటుంబానికి పరామర్శ



అక్షర దర్బార్, పరకాల : పరకాల మండలం అలియాబాద్ మాజీ గ్రామ సర్పంచ్ డ్యాక సాంబయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబసభ్యలను బీజేపీ రాష్ట్ర నాయకులు, పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా.పగడాల కాళీ ప్రసాద్ రావు పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల రూరల్ మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్, ఆత్మకూరు మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జంగిలి రాజేందర్ రావు, సీనియర్ నాయకులు కొమ్మిడి మహేందర్ రెడ్డి, పరకాల మండల కోశాధికారి లింగయ్య, గ్రామ మాజీ సర్పంచ్ దేవేందర్ రావు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదిన వేడుకలు విజయవంతం చేయాలి

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండల కేంద్రంలో రేపు జరిగే బీ ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి విజయవంతం చేయడానికి మండలంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ కోరారు.బీఆర్ఎస్ పార్టీ అండ్ కేటీఆర్ సేన ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరిగాయని ఆయన తెలిపారు. కావున గ్రామ శాఖ అధ్యక్షలు ప్రధాన కార్యదర్శిలు మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు పీఏసీఎస్ డైరెక్టర్స్ మహిళా సోదరీమణులు పార్టీ మండల నాయకులు, సోషల్ మీడియా నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనిల్ కుమార్



అక్షర దర్బార్, మహబూబాబాద్ : జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా కే.అనిల్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోలను కలిసి పూల మొక్క అందజేశారు. బాధ్యతలు స్వీకరించిన కె.అనిల్ కుమార్ గతంలో హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారిగా, మహబూబ్ నగర్, రెవెన్యూ డివిజనల్ అధికారిగా పనిచేశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, తహసీల్దార్ రాజేశ్వరరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సునీల్ తదితర సిబ్బంది, అనిల్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.



## ట్రాన్స్ ఫార్మర్ ను తొలగించాలి..



అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండల కేంద్రంలోని యాదవ కాలనీలో ఇళ్ల మధ్యలో నిరుపయోగంగా ఉన్నా పెద్ద ట్రాన్స్ఫార్మర్ వల్ల ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని నడికూడ గ్రామ రైతు సంఘ మాజీ అధ్యక్షుడు మొర్రి నాగరాజు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ గతంలో 11 కేవీ వైరు యాదవ కాలనీ ఇండ్లపై పడడంతో దాదాపు 20 ఇళ్లలో మీటర్ల తో పాటు ప్రతీ ఇంట్లో ఫ్యాన్స్, కూలర్లు, టీవీలు, లైట్స్ మొదలగు వస్తువులు పాడైపోయాయని విద్యుత్ శాఖ ఆ విషయం తెలుసుకొని కొత్త మీటర్లను అమర్చారని తెలిపారు. ఉపయోగం లేని ఆ ట్రాన్స్ఫార్మర్ ను తొలగించి కాలనీ ప్రజలకు ప్రమాదం నుండి రక్షించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా మజ్దూర్ సంఘ జెండా ఆవిష్కరణ



అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణ కేంద్రంలో భారతీయ మజ్దూర్ సంఘ డెబ్బై సంవత్సరాలు పూర్తి చేసుకుని 71 సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడగాని జనార్దన్ రావు పాల్గొని మాట్లాడుతూ భారత దేశంలోనే అతిపెద్ద కార్మిక సంఘంగా నిలిచిందని పేర్కొన్నారు. కార్మికుల కోసం నిరంతరం బీఎంఎస్ పనిచేస్తుందని 1955 లో భూపాల్ పట్టణంలో మధ్యప్రదేశ్ లో స్థాపించిన కార్మిక సంఘం క్రమక్రమంగా భారతదేశంలో నంబర్ వన్ యూనియన్ గా కార్మికుల కోసం ఎన్నో త్యాగాలు చేసి హక్కులను కాపాడినదని అన్నారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్జీ కార్మికులు ఎంఏ షరీఫ్, మేఘనాథ్, సాంబయ్య, దొంతుల జగన్, రమేష్, తిరుపతి కార్మికులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం

అక్షరదర్బార్, పరకాల : పరకాల పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బోచ్చు కళ్యాణ్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ పరకాల పట్టణంలో ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సైతం బందుకు మద్దతు తెలిపారని అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తూ పర్మినెంట్ డీఈవో, ఎంఈఓ లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్, పట్టణ అధ్యక్షుడు ఈశ్వర్, విద్యార్థి సంఘ నాయకులు వంశీ, మహేష్, రంజిత్, కృష్ణ, సురేష్, శాంతి కుమార్ పాల్గొన్నారు.




# నర్సంపేట డిపోలో ఘనంగా మహాలక్ష్మి సంబరాలు




అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట ఆర్టీసీ బస్ డిపోలో బుధవారం మహాలక్ష్మిసంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో బస్టాండ్ ఆవరణలో డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి ఆధ్వర్యంలో 200కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి 6680కోట్ల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్న సందర్భంగా సిబ్బందితో కలిసి మహాలక్ష్మి సంబరాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ జీ. సంధ్యారాణి, పాల్గొని బెస్ట్ ఉమెన్ ప్యాసెంజర్ లు గౌతమి, స్వప్న, స్రవంతి లను శాలువాతో సన్మానం చేసి బహుమతులు అందజేశారు. అనంతరం మహాలక్ష్మి ఫ్రీ ట్రావెల్, మహిళా సాధికారత అనే అంశం మీద వ్యాసరచన పోటీల్లో విజేతలు గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినులు హెప్సిబా, రియాజ్ సుల్తానా, గీతాంజలి డీజీ స్కూల్ విద్యార్థినులు స్నితిక, నంధితలకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మాట్లాడుతూ నర్సంపేట డిపో ఉద్యోగుల సహకారంతో మహాలక్ష్మి ఉచిత ప్రయాణం విజయవంతగా నడుస్తుందని ఈసందర్భంగా మహిళా ప్రయాణికులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఉమారాణి, నర్సంపేట మున్సిపల్ కమిషనర్ భాస్కర్, తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి, మెప్మా వహీదా, డీపీఎం లు అనిల్, శంకర్, డీఆర్డిఏ డిస్ట్రిక్ ఆఫీసర్ రేవతి, వివిధ మండలాల మహిళా పొదుపు సంఘాల అధ్యక్షులు, డిపో సూపరింటెండెంట్ రంజిత్, సూపర్ వైజర్లు, ఆఫీస్ స్టాఫ్, డిపో ఉద్యోగులు అన్ని మండలాల మహిళా సంఘం సభ్యులు. ఆర్టీసీ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ప్రయాణికులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో వైద్య రంగానికి పెద్దపీట

■ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



అక్షర దర్బార్, రేగొండ : ప్రజా ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం రేగొండ మండల కేంద్రంలో రూ.20 లక్షలతో నూతనంగా ఏర్పాటైన పల్లె దవఖాన (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్) ను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక వైద్యరంగంలో 7900 నియామక పోస్టులను భర్తీ చేశారని తెలిపారు. భూపాలపల్లి వంద పడకల ఆసుపత్రిని 300 లకు పెంచామన్నారు. అలాగే ఆసుపత్రిలో 203 ఖాళీలను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసిందని తెలిపారు. రూ.14 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్, సరైన వసతి అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. రూ.32 లక్షలతో వెంటిలేటర్, రూ.3.10 కోట్లతో సిటీ స్కానింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. రానున్న రెండు నెలల్లో ఎమ్మారై మిషన్ లు కూడా భూపాలపల్లి ఆసుపత్రిలో ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం యోచన చేస్తున్నట్లు తెలిపారు. గత 20 ఏళ్లలో ఈ నియోజకవర్గంలో మొగుళ్ళపల్లి, శాయంపేట మండల కేంద్రాల్లో లేని 108 అంబులెన్స్ సదుపాయాలను ఈ ప్రభుత్వం కల్పించినట్లు తెలిపారు. పల్లె దవఖానాలను సద్వినియోగం చేసుకొని, సేవలను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డీఎంహెచ్ఓ డాక్టర్. శ్రీదేవి, హెల్త్ ఆఫీసర్ హిమబిందు, సూపర్వైజర్ సుధ, వినోద లక్ష్మీ, రాము, ఆశా స్వప్న, రజిత, సుభద్ర, హసీనా, జరీనా, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది పనితీరును తనిఖీ చేసిన కమిషనర్

■ రెస్క్యూ టీం టోల్ ఫ్రీ నెంబర్లను వాడుకోవాలి

■ మున్సిపల్ కమిషనర్ కే. సుష్మ







అక్షర దర్బార్, పరకాల : పరకాల మున్సిపాలిటీ సిబ్బంది పనితీరిపై బుధవారం మున్సిపల్ కమిషనర్ కే సుష్మ ఉదయం 5 గంటలకు ఆకస్మిక తనిఖీ చేసి ఇద్దరు డ్రైవర్లు సమయానికి రాకపోవడంతో వారికి లీవ్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సిబ్బందితో మాట్లాడుతూ వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు సైడ్ డ్రైనేజీలు క్లీన్ చేయాలని, కాలనీలో చెత్త నిలువ లేకుండా ఎప్పటికప్పుడు ట్రాక్టర్లో డంపింగ్ యార్డ్ కు తరలించాలని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రెస్క్యూ టీం ను ఏర్పాటు చేయడం జరిగిందని, పారిశుధ్య సమస్యలను శానిటరీ జవాన్ల ఎం. మహేష్ 955062997, ఎస్. సతీష్ 7386881788, ఎస్. రాజు 9177557767 నెంబర్ లకు తెలపాలని కోరారు.

## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

వాడబలిజ సేవా సంఘం

రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్



అక్షర దర్బార్, నూగూరు వెంకటాపురం : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల దృష్ట్యా మండల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్ బుధవారం మీడియాకు ప్రకటనలో సూచించారు. గోదావరి పరివాహక ప్రాంతాల జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు వచ్చే సూచనలు ఉన్నందున మత్స్యకారులు ఎవరు చేపల వేటకు వెళ్లొద్దని, పశువుల కాపర్లు వాగులు దాటవద్దని సూచించారు. యాకన్న గూడెం వద్ద కుంగిపోయిన బ్రిడ్జి ప్రవహించే వరద తాకిడికి తాత్కాలికంగా వేసిన రోడ్డు పూర్తిగా కొట్టుకపోవడంతో రాకపోవకులకు ఆటంకం వాటిలిందని, అత్యవసర వైద్య సేవల కొరకు భద్రాచలం వెళ్లేవారు ఏటూరునాగారం మణుగూరు మీదుగా భద్రాచలం వెళ్లాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప ప్రజల ఎవరు బయటకు రావద్దని సూచించారు.

## యూరియా నిల్వలకు కొరత లేదు : ఏవో



అక్షర దర్బార్, రేగొండ : మండలకేంద్రంలో యూరియా కొరత లేదని మండల వ్యవసాయ అధికారి పెద్ది వాసుదేవ రెడ్డి అన్నారు. బుధవారం వారు స్థానిక ఎస్సై సందీప్ కుమార్ తో కలిసి పీఏసీఎస్ ,అగ్రో రైతు సేవా కేంద్రాలను తనిఖీ చేసి స్టాక్ విలువలు, రిజిస్టర్, ధరల పట్టికలను పరిశీలించారు. మండలానికి జూలై నెలలో 309 మెట్రిక్ టన్నుల కు గాను బుధవారం నాటికి 284 మెట్రిక్ టన్నులు రావడం జరిగిందన్నారు. రైతులు భూసార కాలుష్యం తగ్గించడానికి 30 నుండి 40 రోజుల పంటలకు నానో యూరియా, నానో డీఏపీ లను పై పాటుగా పిచికారి చేసుకుంటే ఖర్చులు తగ్గి పంట దిగుబడి పెరుగుతుందని తెలిపారు. యూరియా కావలసిన రైతులు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ తో సంప్రదించి యూరియా కొనుగోలు చేయాలని కోరారు.

# అధికారులు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలి

■ జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

రాళ్లవాగును పరిశీలించిన కలెక్టర్





అక్షర దర్బార్, వెంకటాపురం నూగూరు : జిల్లా, మండలస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో పనిచేసి ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. సూచించారు. బుధవారం మండలంలోని యాకన్న గూడెం రాళ్ళవాగు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సరిహద్దు మరమ్మతులకు గురైన వంతెనను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎగువ కురిసిన అధిక వర్షాలతో రాళ్లవాగు సమీపంలో తాత్కాలికంగా నిర్మించిన రహదారి వరద నీటి ప్రవాహంతో కొట్టుకుపోయిందని, ప్రజా రవాణా వ్యవస్థ స్తంభించిందని తెలిపారు. వచ్చే మూడు రోజులలో అధిక వర్షాలు పడే అవకాశం ఉందని ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాగులు, వంకలు, చెరువులు, గోదావరి ఉగ్ర రూపం దాల్చి ప్రవహించే అవకాశం ఉందని వరద నీరు చేరి రోడ్లపై వచ్చినప్పుడు ప్రజలు, వాహనాదారులు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరం అయితే తప్ప బయట కు రావద్దని, గోదావరి ముంపు ప్రాంతాలలో ఉన్న ప్రజల సౌకర్యార్థం పునరవస కేంద్రం ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. వర్షాల ప్రభావంతో పురాతన కాలం నాటి శిథిలావస్థకు చేరిన ఇళ్లల్లో ఉంటున్న వారిని పునరావస కేంద్రాలకు తరలించాలనీ అవసరమైన బోటు రెస్క్యూ టీమ్ సిద్ధంగా ఏటూరు నాగారం అందు బాటులో ఉన్నదని, గర్భిణి స్త్రీలు స్థానిక ఆసుపత్రి తరలించాలనీ వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్, దోమల మందు పిచికారి చేయాలనీ గ్రామపంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, జిల్లా మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి ఏటువంటి నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సంజీవ రావు, ఎస్సై కొప్పుల తిరుపతిరావు, మండల అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం - చర్ల రాకపోకలు బంద్



అక్షర దర్బార్, నూగూరు వెంకటాపురం : వెంకటాపురం - చర్ల మధ్య రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు పేర్కొన్నారు. భారీగా కురిసిన వర్షాల ఉధృతికి తాత్కాలికంగా వేసిన దారి కొట్టుకపోయిందని కావున చర్ల - వెంకటాపురం మధ్య రాకపోకలు నిలిపివేసినట్టు ఒక ప్రకటనలో తెలిపారు. వాహనదారులు భద్రాచలం వైపు వెళ్లేవారు ఏటూరునాగారం మణుగూరు మీదుగా వెళ్లవలసినదిగా సూచించారు.

## విద్యుత్తు షాక్ తో దుక్కిటెద్దు మృతి

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలం గిద్దేముతారం గ్రామంలోని పంచక గట్టయ్యకు చెందిన దుక్కిటేద్దు విద్యుత్ షాక్ తో బుధవారం మృతి చెందింది. ఎద్దు విలువ 80,000/- ఉంటుందని యజమాని తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి గ్రామ శివారులోని బీడు భూముల మేతకు వెళ్లిన ఎద్దులు ప్రక్కనే ఉన్న విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ పక్కనే మేస్తున్న క్రమంలో విద్యుత్తు షాక్ కు గురైె న ఎద్దు అక్కడికక్కడే మృతి చెందిందని ఎద్దుల యజమాని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం ప్రారంభమై పనులు చేసుకునే క్రమంలో దుక్కిటెద్దు మరణించడంతో తను తీవ్రంగా నష్టపోయానని, మా కుటుంబాన్ని ఆదుకునేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని బాధతో పాటు గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

■ జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి

డాక్టర్ రవి రాథోడ్



అక్షర దర్బార్, మహబూబాబాద్ : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ అన్నారు. ఏజెన్సీ ప్రాంతం లోని కొత్తగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించి హాజర్ పట్టికను, రికార్డు లను పరిశీలించి వైద్యాధికారులకు, సిబ్బంధికి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు అధికంగా నమోదవుతున్నందున ఈ నెలలో కాన్పుకు వున్నవారిని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని ఒకవేళ హై రిస్క్ గా ఉన్న గర్భిణీ స్త్రీలను అన్నీ వసతులు ఉన్న ప్రభుత్వ వైద్యశాలలకు ముందుగానే తరలించాలని ఆయన తెలిపారు. ప్రస్తుత వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, విరేచనాలు వంటి సీజనల్ వ్యాధులు విస్తరిస్తున్న నేపథ్యంలో ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, మురికి కాల్వలలో, ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ వుండకుండా చూసుకోవడం పైన ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ఓఆర్ఎస్ ప్యాకెట్ లను, మలేరియా, డెంగ్యూ సంబంధిత ఆర్‌డీటీ కిట్ల నిల్వలను సరిచూసుకోవాలని, లేనట్లైతే జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిల్వలను సమకూర్చుకోవాలని అన్నారు. కొత్తగూడ మండలం లోని విద్యార్థులు వుండే వసతి గృహాలు, విద్యాలయాలలో వైద్య శిబిరాలను నిర్వహించి చికిత్స అంధించాలని, అట్టి వివరాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యలయంలో అంధించాలని తెలిపారు. ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, చికిత్స, ఔషధాల పంపిణీ వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి అనారోగ్య లక్షణాలు కనిపించినా వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ మురళీధర్, డాక్టర్ శివ, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సంపత్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి రాజు, సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

అక్షర దర్బార్, మహబూబాబాద్ : డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. మహబూబాబాద్ జిల్లాలోని గూడూరు మండల కేంద్రంలోనీ కేజీబీవీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను బుధవారం కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు, ప్రతీ సబ్జెక్టుపై పట్టు సాధించే విధంగా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు బోధనలు కొనసాగించాలని ఆయన కోరారు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ నిత్యం శానిటేషన్ నిర్వహించాలని సూచించారు, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు, షెడ్యూల్ ప్రకారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ప్రతి విద్యార్థి హెల్త్ ప్రొఫైల్ విధిగా మెయింటైన్ చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రత్యేక అధికారులు అందరూ వారికి కేటాయించిన అన్ని వసతి గృహాలను విధిగా తనిఖీ చేసి నివేదికల సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.



## కాంగ్రెస్ కట్టే బ్రిడ్జిలను తాము కట్టినట్లు చిత్రీకరించడం సిగ్గుచేటు

కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

డా.కూడ్ల మలహాల్ రావు

అక్షర దర్బార్, పరకాల : గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న మాజీ శాసనసభ్యులు ధర్మారెడ్డి నడికూడ మండలంలో ఉన్న గొల్లపల్లె బ్రిడ్జి, కంఠాత్మకూర్ బ్రిడ్జి కి కనీసం ప్రొసీడింగ్ కుడా తీసుకు రాలేదని, కానీ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు మాజీ ఎమ్మెల్యే గొల్లపల్లె బ్రిడ్జి తీసుకువచ్చినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటని నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మలహాల్ రావు తిప్పికొట్టారు. ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే నడికూడ మండలాన్ని ఎడారిగా మార్చారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రజా ప్రభుత్వంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కొత్త ప్రొసీడింగ్స్ తీసుకొచ్చి బ్రిడ్జి అంచనాలకు మించి కోట్ల రూపాయల వ్యయంతో నడికూడ మండలంలో ఉన్న రెండు బ్రిడ్జిల పనులను శరవేగంగా పూర్తి చేయించుకుంటూ ప్రజలకు అందుబాటులో తీసుకొస్తున్న ఘనత ఎమ్మెల్యేకు దక్కుతుందని అన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, పరకాల నుండి ఫోర్ లైన్స్ రోడ్డు, ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువస్తూ నిత్యం పరకాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఏఏపీసీ చైర్మన్ శోభకు ఘనసన్మానం

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : మొగుళ్లపల్లి మండలం పిడిసిల్ల ప్రాథమిక & ఉన్నత పాఠశాల పిడిసిల్ల ప్రధానోపాధ్యాయులు పి కోటేశ్వర్లు, ఎండీ సాదిక్ సంయుక్త ఆధ్వర్యంలో మాజీ ఏఏపీసీ చైర్మన్ కోండ్ర శోభ ను ఘనంగా సన్మానించారు .ఇదే వేదిక పైన నూతనంగా ఎన్నికైన ఏఏపీసీ చైర్మన్ గొర్రె సుమలత కు స్వాగత సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కోటేశ్వర్లు, సాధిక్ మాట్లాడుతూ వారు పాఠశాలకు చేసినటువంటి సేవలను కొనియాడుతూ, ఎల్లవేళలా పాఠశాలల అభివృద్ధియే ధ్యేయంగా, మధ్యాహ్న భోజన అమలు తీరును పర్యవేక్షిస్తూ, పారిశుద్ధ్య నిర్వహణకు స్కావెంజర్లను నియమించి, బడిబాటలో చురుకుగా పాల్గొంటూ, విద్యార్థుల నమోదులో, మౌలిక వసతుల కల్పనలో చేసిన కృషి మరువలేనిదని కీర్తించారు. ఈ కార్యక్రమంలో



ఉపాధ్యాయులు శ్రీనివాస్, రవీందర్, శ్రీనివాస్, విజయ్ కుమార్, మధుసూదన్, శ్రీధర్, సంజీవ్, స్కావెంజర్లు, ఎండీఎం వర్కర్లు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహన తనిఖీలు..

అక్షర దర్బార్, నూగూరు వెంకటాపురం : మండల కేంద్రంలోని శివాలయం సమీపంలో వెంకటాపురం ఎస్ఐ కొప్పుల తిరుపతిరావు ఆధ్వర్యంలో ఆకస్మికంగా వాహన తనిఖీలు నిర్వహించారు. జూలై 28 నుండి ఆగస్టు 3వ తేదీ వరకు మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు నిఘాను తీవ్రతరం చేశారు. ఈ సందర్భంగా వచ్చి పోయే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి సరైన పత్రాలు లేని వాహన యజమానులకు జరిమానాలు విధించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ఈ తనిఖీలలో ప్రొహిబిషనరీ ఎస్సైలు సాయికృష్ణ, తిరుపతిరెడ్డి, సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.





## బీజేపీ బీసీ ద్రోహుల పార్టీ..



అక్షరదర్బార్, చిట్యాల : బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం పంపించిన బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చడం కుదరదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు ఢిల్లీలో ప్రకటించడాన్ని బీసీలమంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నామని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ తెలిపారు. బుధవారం ఆయన చిట్యాల మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు పెంచకపోతే బిజెపి బీసీల ద్రోహుల పార్టీగా చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. విద్యార్థిగా ఉన్నప్పుడే ప్రస్తుత బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్న చరిత్ర ఆయనకు ఉందని, ఇప్పుడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అయిన తర్వాత తొలిసారి చేపట్టిన ఢిల్లీ పర్యటనలో సామాజిక రిజర్వేషన్లపై తనకున్న వ్యతిరేక భావాన్ని, బీసీ రిజర్వేషన్లపై లేనిపోని అబద్ధాలు చెబుతూ విషం వెళ్లగెక్కాడని మహేందర్ గౌడ్ ఆరోపించారు. రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు 50 శాతం సీలింగు విధించిందని చెబుతున్న రామ్ చందర్ రావు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల విషయంలో పరిమితి దాటి 60 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్న విషయం స్వతగా న్యాయవాది అయిన ఆయనకు తెలువదా? అని మహేందర్ గౌడ్ ప్రశ్నించారు. బిజెపి పార్టీలో బీసీ నేతలను పార్టీ నుండి పొమ్మనకుండా పొగ పెట్టి గెంటివేసే కుట్ర జరుగుతుందని, అందుకు బీసీ సామాజిక వర్గానికి చెందిన ఉపరాష్ట్రపతి జనదేవ్ దన్కర్ చేత రాజీనామా చేయించారని, హర్యానా గవర్నర్ దత్తాత్రేయను పదవి నుండి తొలగించారని, బీసీ సీఎం నినాదంతో ఎన్నికలకు వెళ్ళిన బిజెపి కనీసం ప్రతిపక్ష నేత కూడా అత్యంత సీనియర్ నాయకులు..నాలుగు సార్లు శాసనసభ సభ్యులుగా ఎన్నికైన రాజా సింగ్ కు ఇవ్వకుండా అవమానించి పార్టీలో నుండి గెంటివేశారని, అలాగే బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా బీసీలకు ఇస్తామని నమ్మించి ఇవ్వకుండా మోసం చేశారని, మహేందర్ గౌడ్ బిజెపిపై మండిపడ్డారు.48 గంటల్లోగా బీసీ రిజర్వేషన్లపై బిజెపి పార్టీ కానీ రామ్ చందర్ రావు చేసినటువంటి వాక్యాలు ఉపసంహరించుకోకపోతే బిజెపి కార్యాలయం ముందు చాకిరేవు నిర్వహించి కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

అక్షర దర్బార్, శాయంపేట : మండలంలోని పెద్దకోడేపాక గ్రామానికి చెందిన పైండ్ల సాంబయ్య అనారోగ్యంతో ప్రతిభ హాస్పటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు కుమారుడు పైండ్ల మహేష్ పదవ తరగతి 2005 బ్యాచ్ కి చెందిన మిత్రులు వారి నివాసానికి చేరుకొని మృతుడి చిత్రపటానికి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం స్నేహితుడికి కుటుంబానికి ఆసరాగా 30 వేలు అర్థిక సహాయాన్ని అందజేసారు. గత 7 ఏళ్ల నుండి తమతో పాటు చదువుకున్న 2005 బ్యాచ్ చెందిన పదవ తరగతి స్నేహితుల కుటుంబంలో ఏ ఆపద వచ్చిన ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ, బాసటగా నిలుస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాసి శ్రావణ్ కుమార్, రంగు రాజేష్, కోగిల సుమన్, పెద్ద సుమన్, తిరుపతి, అశోక్, వెంకటేష్, పైండ్ల భాను, నరేష్, కర్ణాకర్, మోరె సుమన్ పలువురు మిత్రులు పాల్గొన్నారు.



# విద్యా, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, రేగొండ : మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి బాపూలే గురుకులం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా మహాత్మజ్యోతి బా పూలే గురుకుల పాఠశాలలో కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, క్లాస్ రూమ్ లను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుని పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రత పై అవగాహన కల్పించి వంటకు ఉపయోగించే కూరగాయలు, పప్పులు, మాంసం నాణ్యత పాటించాలని అన్నారు. గురుకులంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలిగిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగుల హాజరు నమోదు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. మెరుగైన వైద్య సేవలు అందిస్తేనే ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని అన్నారు. ఆసుపత్రి ల్యాబ్, ఫార్మసీ, ఇన్ పేషెంట్ వార్డులను పరిశీలించి సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి వ్యాధుల బారిన పడిన వారి వివరాలు వెంటనే పై అధికారులకు తెలుపాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల



గ్రామాల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. వ్యాధులు ప్రబలిన ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వానాకాలం ఆసుపత్రుల్లో అవసరమైన వ్యాక్సిన్లు, మందులు అందుబాటులో ఉంచుకోవాలని వైద్యులను ఆదేశించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సునీల్ కుమార్, ఇన్చార్జి డీఎంహెచ్ఓ డా.శ్రీదేవి, రేగొండ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డా.హిమబిందు, తహసీల్దార్ శ్వేత రావు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల దృష్ట్యా ప్రజలు అలెర్ట్ గా ఉండాలి

- అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రావొద్దు
- అత్యవసర సమయంలో డయల్ 100 లేదా
- పోలీస్ కంట్రోల్ రూమ్ 8712658129ను సంప్రదించండి
- భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

అక్షరదర్బార్, భూపాలపల్లిక్రైమ్ : జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే బుధవారం ఒక ప్రకటనలో కోరారు. రానున్న మరో 3 రోజులు భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో ప్రజలెవ్వరూ లోతట్టు ప్రాంతాలను, చెరువులు, కుంటలను గోదావరి, మానేరు నదులను చూడడానికి వెళ్లకూడదని, వెళితే ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉందని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 87126 58129ను సంప్రదించాలని సూచించారు. జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాలు వరద ప్రభావం ఉన్న ప్రజలను అప్రమత్తం చేయాలని ఎస్పీ తెలిపారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు ఈ సూచనలు పాటించాలని ఎస్పీ గారు కోరారు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదు. ప్రమాద కారణాల దృష్ట్యా చెరువులు, కుంటలను చూడటానికి వెళ్లరాదు. రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలి. విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకూడదు. నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లరాదు. వాగులు వంకలు బ్రిడ్జ్ లపై నుండి పొంగి, ప్రవహించే సమయంలో దాటడానికి ప్రయత్నించరాదు. పాడైన పాత భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల ప్రక్కన నివాసం ఉండరాదని ఎస్పీ సూచించారు.



# క్షయవ్యాధి నివారణలో పోషకాహారం కీలకం

- ఎన్సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. నాగేశ్వర్ రావు

అక్షర దర్బార్, మహబూబాబాద్ : క్షయ వ్యాధి నివారణలో పోషకాహారం కీలకమని ఎన్సిడి ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. నాగేశ్వర్ రావు అన్నారు. బుధవారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో క్షయ వ్యాధిగ్రస్తులకు కాలోజి వాకర్స్ అసోసియేషన్ సహకారంతో న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డా. నాగేశ్వరరావు మాట్లాడుతూ.., భారత దేశం నుంచి టీబీ (క్షయ వ్యాధి) నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. "క్షయ వ్యాధి తగ్గించేందుకు క్రమంగా మందులు వాడటం తప్పనిసరని అలాగే మంచి పోషకాహారం తీసుకోవడం ద్వారా శరీర సామర్థ్యం పెరుగుతుంది, త్వరగా కోలుకోవచ్చని తెలిపారు. న్యూట్రిషన్ కిట్లు అందించిన కాలోజి వాకర్స్ అసోసియేషన్ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైద్యాధికారి డా. మౌనిక, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ తోట శ్రీనివాస్, కాలోజి వాకర్స్ సభ్యులు పాశం మల్లారెడ్డి, కిషన్ నాయక్, విద్యాసాగర్, శ్రీనివాస్ వెంకట్ రెడ్డి, విష్ణువర్ధన్, ఆరోగ్య శాఖ సిబ్బంది రాజేందర్, అశోక్, అక్బర్, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

